# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 4-11-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:73 పేజీలు:6 వెల: రూ.1/-


## నాకు అంకాపూర్ అంటే ప్రాణంతో సమానం : సీఎం కేసీఆర్

ఆర్మూర్, నవంబర్ 3: నాకు అంకాపూర్ అంటే ప్రాణంతో సమానం.. బహుషా ఈ ప్రపంచంలో అంకాపూర్ గురించి నేను చేసినంత ప్రచారం ఎవరూ చేయలేదు అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఎన్నికలు వస్తాయి పోతాయి.. పార్టీకి ఒకరు నిలబడుతారు.

బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ బరిలో ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. మీ అందర్నీ ప్రార్థించేది ఒక్కటే. ఇక్కడ రైతాంగం అధికంగా ఉంటది. పంటలు బ్రహ్మాండంగా పండిస్తారు.

నాకు అంకాపూర్ అంటే ప్రాణంతో సమానం. బహుషా అంకాపూర్ గురించి నేను చేసినంత ప్రచారం ఈ ప్రపంచంలో ఎవరూ చేయలేదు.

అంతమంచి అభ్యుదయమైన రైతులు. అంకాపూర్ రైతుల చైతన్యంతో, వారిని స్ఫూర్తిగా తీసుకొని వందలాది గ్రామాలు ఆర్థికంగా ఎదుగుతున్నాయి అని కేసీఆర్ తెలిపారు.

## బీఆర్ఎస్ గెలిచాక సంగారెడ్డిలో 10 వేల మందికి ఇళ్ల స్థలాలు: మంత్రి హరీష్‌రావు

సంగారెడ్డి, నవంబర్ 3: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు శుక్రవారం సంగారెడ్డిలో నియోజకవర్గానికి చెందిన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో గత తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి, తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చేసిన ద్రోహం గురించి వివరించారు. నియోకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ క్యాడర్‌ను కోరారు. ఇంకా మాట్లాడుతూ.. 'గులాబీల జెండలే రామక్క' అని ఓ మహిళ బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల గురించి బతుకమ్మ పాట రూపంలో చక్కగా వివరించిందని మెచ్చుకున్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి ఈ ఒక్క పాట చాలు అని అన్నారు. ఆ పాటను ప్రజల్లోకి బాగా తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు.

'జగ్గారెడ్డి నాడు తెలంగాణ రానే రాదని అంటే.. కేసీఆర్ చావు నోట్లె తలకాయ పెట్టి తెలంగాణ తెచ్చిండు. తెలంగాణ వచ్చినంక ప్రజల మేలు కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిండు. మూడోసారి ప్రభుత్వం ఏర్పాటైతే ఆసరా పెన్షన్ రూ.5 వేలకు పెరుగుతది. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇయ్యాలని కేసీఆర్ నిర్ణయించిండు. బీజేపోళ్లు రూ.400 ఉన్న సిలిండర్‌ను రూ.1000కి పెంచిండ్రు. ఎన్నికల తర్వాత రాష్ట్రం ప్రభుత్వమే సబ్సిడీ ఇచ్చి రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తది. ఒకప్పుడు మహిళలు నీళ్లు మోసీమోసీ అవస్థలు పడ్డరు. ఇప్పుడు ఆ అవస్థలు లేవు. ఎన్నికలైనంక అర్హురాలైన ప్రతి మహిళకు సౌభాగ్య లక్ష్మి పథకం కింద నెలకు రూ.3000 భృతి ఇవ్వబోతున్నం' అని మంత్రి చెప్పారు.

'ఇన్నాళ్లు రైతులకు మాత్రమే పరిమితమైన రైతు బీమా పథకాన్ని ఈ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కోటి మందికి వర్తింప జేయబోతున్నాం. గత ప్రభుత్వాలు రైతుల నుంచి రకరకాల శిస్తులు వసూలు చేశాయి. కానీ కేసీఆర్ ఆ శిస్తులన్నీ రద్దుచేసి ఉల్టా రైతుబంధు కూడా ఇస్తున్నడు. ఈ ఎన్నికల తర్వాత రైతుబంధును రూ.16 వేల దాకా పెంచనున్నం. ఇవన్నీ ప్రజలకు వివరించి చెప్పండి. అప్పుడు వాళ్లకు భరోసా వస్తది. కర్ణాటకలో కాంగ్రెస్‌కు ఓటేస్తే 'నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలైనట్టు అయ్యింది' కూడా ప్రజలకు వివరించండి. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తమ రాష్ట్రంలో 5 గంటల కరెంటిస్తున్నమని గొప్పలు చెప్పిండు. ఇక్కడ 24 గంటల కరెంటు ఇస్తుంటే 5 గంటల కరెంటు ఏం గొప్పో ఆయనకే తెలువాలి' అని మంత్రి ఎద్దేవా చేశారు.

'కార్యకర్తలారా మీరంతా కష్టపడి పనిచేయండి. పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయండి. మీ అందరి క్షేమం నేను చూసుకుంటా. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో మిమ్మల్ని దగ్గరుండి నేను గెలిపించుకుంటా. చింతా ప్రభాకర్‌ను గెలిపిస్తే ఆరు నెలల్లోపే సంగారెడ్డిలో 10 వేల మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తా. ఈ విషయాన్ని కూడా ప్రజల మధ్యకు గట్టిగా తీసుకెళ్లండి. చింతా ప్రభాకరన్న ప్రజల కోసం పడుతున్న తపనను కూడా ఓటర్లకు వివరించి చెప్పండి. మీ కృషితో సంగారెడ్డిలో బీఆర్ఎస్ పార్టీ మామూలుగా కాదు.. 50 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలువబోతున్నది' అని మంత్రి హరీష్‌రావు చెప్పారు.

## 60 ఏండ్ల గోసకు పదేళ్లలో పరిష్కారం.. మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం : మంత్రి తలసాని




హైదరాబాద్, నవంబర్ 3: తెలంగాణ సమాజం 60 ఏండ్ల గోసకు పదేళ్లలో పరిష్కారం చూపిన మహానీయుడు సీఎం కేసీఆర్ అని సనత్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. నీళ్లు, నిధులు, నియామాకాలతోపాటు, పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించి రాష్ట్రాన్ని ఆర్థికంగా పురోగమనంలోకి తీసకెళ్లారని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తర్వాత తెలంగాణలో తాగు, సాగునీరు అవకాశాలు మెరుగుపడ్డాయని తెలిపారు.

ఇప్పటివరకు దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదల కోసం సొంతింటిని పూర్తి స్థాయిలో నిర్మించలేకపోయింది. కానీ లబ్ధిదారులకు రూపాయి ఖర్చు చేయకుండానే లక్షలు విలువ చేసే డబుల్ బెడ్రూం ఇండ్లను సీఎం కేసీఆర్ నిర్మించడంతోపాటు, పంపిణీ చేశాడని వివరించారు. శుక్రవారం సోమాజీగూడలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటు, కేసీఆర్ పాలన, రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, పేదలకు చేకూరిన ప్రయోజనాలను వివరించారు.


తెలంగాణ అభివృద్ధి, కేసీఆర్ పాలన దక్షత ప్రతిపక్షాలకు పనిలేకుండా చేశాయని, అందుకే పనికిరాని ఆరోపణలు, చేతగాని హామీలతో జనాలను ఓట్లు అడుక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. వారి మాటలు నమ్మి సుభిక్షంగా ఉన్న తెలంగాణను కట్టబెట్టొద్దని రాష్ట్ర ప్రజలకు సూచించారు. అతిపెద్ద ప్రాజెక్టుగా చెప్పే కాళేశ్వరంలో చిన్న చిన్న ఘటనలను ప్రతిపక్షాలు భూతద్దంలో చూస్తున్నాయని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టును జర్నలిస్ట్ సమాజం స్వయంగా పరిశీలించాలని సూచించారు.

కేటీఆర్ హయాంలో హైదరాబాద్ అనూహ్య రీతిలో అభివృద్ధి చెందిందన్నారు. అంతర్జాతీయ కంపెనీలు, వేల కోట్ల పెట్టుబడులే ఆయన పనితీరుకు నిదర్శనం అన్నారు. వరల్డ్ క్లాస్ ఇన్ ఫ్రాను అందించడమే లక్ష్యంగా చేపట్టిన ఎస్ఎన్‌డీ ప్రాజెక్టులతో విశ్వనగరానికి ఏమాత్రం తీసిపోని విధమైన అండర్ పాస్‌లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, స్టీల్ బ్రిడ్జిలు, ఫ్లైఓవర్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఓడిపోయే సీట్లలో బీసీలకు అవకాశం ఇస్తున్నారని మండిపడ్డారు. 78 సీట్లతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని, ఎవరి మద్ధతు అవసరం ఉండదన్నారు.

నేటి కందం- నేటికి అందం


నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం


కం|| శ్రీ కరము గ - ప్రజలందరి
యాకాంక్షలతో హిమాలయారోహణకై
ప్రాకటముగ స్థాపించిరి
రౌకెత్తెడి శీతో ద్దార్జిలింగున సంస్థన్!!




-రాధశ్రీ

(4-11-54 డార్జిలింగులో హిమాలయ పర్వతారోహణ సంస్థను ప్రభుత్వం ప్రారంభించింది..)

సెల్:9494481210


నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం


## బీడీ కార్మికులు రంది పడొద్దు.. ఎమోషనల్ అయిన సీఎం కేసీఆర్



కోరుట్ల, నవంబర్ 3:: బీడీ కార్మికులు కష్టజీవులు.. వారి బాధలను కండ్లారా చూశాను అని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమోషనల్ అయ్యారు. ఎవరూ దరఖాస్తు పెట్టకముందే బీడీ కార్మికులకు పెన్షన్లు మంజూరు చేశాను. కొత్తగా నమోదైన బీడీ కార్మికులకు తప్పకుండా పెన్షన్ మంజూరు చేస్తాను.. ఇది నా వాగ్దానం, రంది పడాల్సిన అవసరం లేదని కేసీఆర్ పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కు మద్దతుగా ప్రసంగించారు.

కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఎన్నో ఏండ్ల నుంచి మీ సేవలో ఉన్నారని కేసీఆర్ గుర్తు చేశారు. పార్టీల యొక్క నడవడిక, వైఖరి గురించి ఆలోచించాలి. గతంలో అవకాశం ఇస్తే ఏం చేశారో ఆలోచించాలి. ఉద్యమం ప్రారంభించినప్పుడు మీరు చాలా మంది ఉన్నారు. మెట్‌పల్లి, కోరుట్లకు వచ్చాను. మీరంతా కలిసి ఉద్యమాన్ని ముందుకు నడిపారు. బీఆర్ఎస్ పదేండ్ల ప్రభుత్వంలో, 50 ఏండ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏం జరిగిందో మీ సొంత అనుభవంలో ఉంది. అవన్నీ బేరీజు వేసుకోవాలి. ఆలోచించి ఓటేయాలని కేసీఆర్ సూచించారు.

అప్పుడున్న సీఎంకు దండం పెట్టి బతిమాలిడితే.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు..

చేనేత కార్మికులు సిరిసిల్ల, భూదాన్ పోచంపల్లి, దుబ్బాకలో ఆరేడుగురు చనిపోవడం.. మేం పోయి ఆ శవాలను పట్టుకొని ఏడ్వడం జరిగాయని కేసీఆర్ గుర్తు చేశారు. పోచంపల్లిలో ఏడుగురు నేతన్నలు చనిపోతే నేను పోయి ఆ శవాలను పట్టుకొని అప్పుడున్న సీఎంకు రెండు చేతల దండం పెట్టి బతిమాలిడాను. ఒక యాభై వేలో, లక్ష రూపాయాలో ఇవ్వమని అడిగితే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అని కేసీఆర్ గుర్తు చేశారు.

### 19 రాష్ట్రాల్లో బీడీ కార్మికులు.. కానీ ఒక్క రాష్ట్రంలో కూడా పెన్షన్లు ఇవ్వరు..

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని తెలంగాణ కష్టాలు ఏమున్నాయి అని మేధావులతో నాలుగు మాసాలు ఆలోచించినట్లు కేసీఆర్ తెలిపారు. మన కర్తవ్యం ఏందని కష్టపడి ఆలోచించి ఓ దారి పెట్టుకుని ముందుకు పోతున్నాం. మొదటగా పేదల సంక్షేమం గురించి ఆలోచించాం. అంతకు ముందు తమాషా కోసం పెన్షన్లు ఇచ్చేవారు. 70, 40, 200 పెన్షన్ చూశాం. కానీ వేల రూపాయాలకు తీసుకుపోయింది ఒక కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే. నేను కొంతకాలం కేంద్రంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేశాను. బీడీ కార్మికులు 19 రాష్ట్రాల్లో ఉన్నారు. బెంగాల్, మహారాష్ట్ర చాలా రాష్ట్రాల్లో ఉంటారు. కానీ పెన్షన్ ఇవ్వరు అని కేసీఆర్ గుర్తు చేశారు.

### నా అంతకు నేను ఆలోచించి.. బీడీ కార్మికులకు పెన్షన్లు ఇస్తున్నా..

నేను హైస్కూల్ చదువుకున్నప్పుడు దుబ్బాకలో బీడీలు చేసే వారి ఇండ్లో ఉన్నాను అని సీఎం తెలిపారు. అక్కడ నాలోకి రెండు అనుభవాలు వచ్చాయి. వారు చేనేత కార్మికులు కూడా. మగాయన చీరలు నేసేది.. నాకు అన్నం పెట్టే అమ్మ బీడీలు చేసేది. వారు తినే తిండి, అవస్థలు చూశాను. వాళ్ల బాధలు కండ్లారా చూశాను. వాళ్లకు వచ్చే రోగాలు ఏవో కూడా తెలుసు. బీడీ కార్మికులు కష్టజీవులు అని తెలుసు కాబట్టే.. నాకు ఎవరూ దరఖాస్తు పెట్టకముందే.. నా అంతకు నేను ఆలోచించి బీడీ కార్మికులకు పెన్షన్లు ఇస్తున్నాం. ఓట్ల కోసం, మోసం చేసేందుకు పెన్షన్లు ఇవ్వడం లేదు. ఎన్నికల ప్రణాళికలో చెప్పినవీ పది అయితే చెప్పకుండా చేసింది 100 కార్యక్రమాలు. బీడీ కార్మికుల పెన్షన్ రూ. 2 వేల నుంచి రూ. 5 వేలకు పోతది. గవర్నమెంట్ రాగానే మార్చిలో రూ. 3 వేలు అయితది. ఆ తర్వాత ఏడాదికి రూ. 500 పెరుగుతూ రూ. 5 వేలకు పోతది. బీడీ కార్మికులు ఎక్కడైతో ఉన్నారో.. కొత్త కార్మికులకు కూడా వంద శాతం పెన్షన్ మంజూరు చేస్తాను. ఇది నా వాగ్దానం.. రందీ పడాల్సిన అసవరం లేదు. ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తాను అని కేసీఆర్ స్పష్టం చేశారు.

### డాక్టర్ సంజయ్ నా ప్రాణాలు కాపాడిండు.. ఆయనకు మీ ఆశీర్వాదం కావాలె: సీఎం కేసీఆర్

రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో శరవేగంగా దూసుకుపోతున్నారు. రోజుకు రెండు, మూడు సభలతో బీఆర్ఎస్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల తీరును, మాటలను ఎక్కడికక్కడ ఎండగడుతూ ఏకిపారేస్తున్నారు. తాజాగా శుక్రవారం సాయంత్రం సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన.. 'దేశంలో పరిశ్రమలు, వ్యవసాయం సహా అన్ని రంగాలకు 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఇప్పుడు రైతులను కరెంటు బిల్లుల గురించి ఒత్తిడి చేసే అధికారులు లేరు. రైతుల నుంచి పన్నులు వసూలు చేసే వ్యవస్థ లేదు. మరి దీనికంతటికి కారణం ఎవరు..? బీఆర్ఎస్ పార్టీ కారణం. బీఆర్ఎస్ ప్రభుత్వం కారణం' అని చెప్పారు.

'వ్యవసాయాన్ని స్థిరీకరణ చేయాలె, పల్లెలు బాగుండాలె, పల్లెల్లోకి సంపద రావాలె, రైతు మంచిగుంటే గ్రామాలు బాగుంటయని ఆలోచించి వేం ఒక పాలసీని పెట్టుకున్నం. అందుకే రైతులకు గుదిబండగా మారిన అన్ని రకాల శిస్తులను రద్దు చేసినం. గత ప్రభుత్వాలు నీటి తీరువా వసూలు చేసేవి. కరెంటుపైన పన్నులు వేసేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నీళ్లకు ట్యాక్సులు లేవు. కరెంటుకు ట్యాక్సులు లేవు. పైగా రైతు బంధు ఇస్తున్నం. రైతు బీమా ఇస్తున్నం. ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తున్నది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లో రైతుబంధు పడుతున్నది. దాంతో రైతుల అప్పులు తీరుతున్నయ్. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే అవసరం తప్పింది' అని సీఎం తెలిపారు.

'రాష్ట్రంలో రెండుసార్లు రైతు రుణాలు మాఫీ చేసినం. ఈసారి కూడా లక్ష రూపాయల వరకు రైతు రుణాలు మాఫీ అయినయ్. లక్షకు పైన ఉన్న రుణాలు కూడా మాఫీ చేసేలోగా ఎలక్షన్ కోడ్ వచ్చి మాఫీ ఆగిపోయింది. ఎన్నికల తర్వాత లక్షకు పైన ఉన్న రుణాలను కూడా మాఫీ చేస్తం. అదేవిధంగా రైతుల భూముల్లో అక్రమాలకు తావు లేకుండా ధరణిని తెచ్చినం. ధరణి వల్లనే రైతుబంధు వస్తున్నది. రైతు బీమా వస్తున్నది. ధరణి తీసేస్తే రైతుబంధు ఇవ్వడం సాధ్యం కాదు. రైతు బీమా ఇవ్వడం కుదరదు. రాహుల్‌గాంధీ సహా కాంగ్రెసోళ్లు ధరణిని బంగాళాఖాతంలో వేస్తం అంటున్నరు. ధరణిని కాదు, కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో వేయాలి' అని సీఎం అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం ఇస్తం. కాంగ్రెస్, బీజేపీలను నమ్మవద్దు.

నమ్మి మోసపోవద్దు. సంజయ్ మంచి వైద్యుడు. ఆయన తలుచుకుంటే వృత్తి ద్వారా కోట్లు సంపాదించుకోవచ్చు. కానీ నేను నా గడ్డకు సేవ చేసుకుంటా అనే సంకల్పంతో పోటీకి సిద్ధమైండు. నేను నిరాహార దీక్ష చేసిన సమయంలో డాక్టర్ సంజయ్ నన్ను దగ్గరుండి చూసుకున్నడు. నా ప్రాణాలు కాపాడిండు. డాక్టర్ సంజయ్ నాకు బిడ్డ లాంటి వాడు. రాష్ట్రంగానీ, దేశంగానీ బాగుపడ్డదా..? వెనుపడ్డదా..? అని తెలుసుకునేందు రెండే గీటురాళ్లు. అందులో ఒకటి ఆ రాష్ట్రం లేదా దేశం తలసరి ఆదాయం. 2014లో తెలంగాణ 18వ స్థానంలో ఉండె. ఇప్పుడు అద్భుతమైన పంటలతో ఆర్థికంగా ఎదిగి రూ.3.18 లక్షల తలసరి ఆదాయంతో దేశంలో నెంబర్ వన్‌గా ఉన్నది. కరెంటు సప్లయ్‌లో కూడా తెలంగాణ నెంబర్ వన్‌గా ఉన్నది. కాబట్టి మీ అందరి సహకారంతో తెలంగాణ ఇదేవిధంగా ఇంకా ముందుకు పోవాలి. డాక్టర్ సంజయ్ స్థానిక బిడ్డ. ఆయనను మీరంతా ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలి' అని సీఎం కేసీఆర్ కోరారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

**-షురూ అయిన నామినేషన్ల ప్రక్రియ**

హైదరాబాద్ నవంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదలచేసింది. దీంతో నామినేషన్ల ప్రక్రియ కూడా షురూ అయింది. ఈ నెల 10 వరకు నామపత్రాలను స్వీకరిస్తారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఆదివారం మినహా మిగిలిన రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. నామినేషన్లను ఆన్‌లైన్‌లో పూర్తిచేసి ఆ దరఖాస్తును రిటర్నింగ్ అధికారికి భౌతికంగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ నెల 13న నామినేషన్లను పరిశీలిస్తారు. 15 వరకు ఉపసంహరణకు గడువు విధించారు. అదేరోజు సాయంత్రం అభ్యర్థుల తుదిజాబితాను ప్రకటిస్తారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు ఈ నెల 30న పోలింగ్ జరుగనుండగా.. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగనుంది. పోలింగ్ ప్రక్రియ మొత్తం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం)ల ద్వారా నిర్వహించనున్నారు. కాగా, నామినేషన్ల సమయంలో అభ్యర్థులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని ఈసీ స్పష్టం చేసింది. ఒక్కో అభ్యర్థి ఒక్కో నియోజకవర్గం నుంచి గరిష్టంగా నాలుగుసెట్ల నామినేషన్లు వేయవచ్చు. ఒక అభ్యర్థి రెండుకు మించి నియోజకవర్గాల్లో పోటీ చేయకూడదు.

### ఎన్నికల షెడ్యూల్..

ఎన్నికల నోటిఫికేషన్- నవంబర్ 3
నామినేషన్లు ప్రారంభం- నవంబర్ 3
నామినేషన్లకు చివరితేదీ- నవంబర్ 10
నామినేషన్ల పరిశీలన- నవంబర్ 13
నామినేషన్ల ఉపసంహరణ- నవంబర్ 15
పోలింగ్ తేదీ- నవంబర్ 30
ఓట్ల లెక్కింపు- డిసెంబర్ 3

## కేసీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాసాని జ్ఞానేశ్వర్

**-ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి ఈటల రాజేందర్ ఎవ్వరిని ఎదగనివ్వలేదు**

**-నామినేటెడ్ పోస్టులో ముదిరాజ్ లకు సముచిత స్థానం**

**- కాసానికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎం కేసీఆర్**

హైదరాబాద్ నవంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్: కేసీఆర్ సమక్షం లో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాసాని జ్ఞానేశ్వర్ బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఫాం హౌస్ లో కాసాని జ్ఞానేశ్వర్‌ను సీఎం కేసీఆర్ పార్టీలోకి ఆహ్వానించి, గులాబీ కండువా కప్పారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి ఈటల రాజేందర్ ఎవ్వరిని ఎదగనివ్వలేదు అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. బండా ప్రకాశ్ ముదిరాజ్ లాంటి వాళ్లను పార్టీలోకి తీసుకొచ్చి పదవులు ఇచ్చామని, కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశాలు ఉంటాయని కేసీఆర్ పేర్కొన్నారు... ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బండా ప్రకాశ్‌ను ఎంపీ చేసుకున్నాం. ఆ తర్వాత ఎమ్మెల్సీ చేసుకున్నాం. ఇప్పుడు మండలి వైస్ చైర్మన్‌గా నియమించుకున్నాం. మీకు రాజకీయాలు తెలుసు.. మనకున్నవి మొత్తం 119 సీట్లు.. అందులో ఏడు మనవి కావు. మనకున్నది కేవలం 112 సీట్లు. ఆ సీట్లలో పెట్టిన వ్యక్తి పక్కా గెలవాలి. ఏదో తమాషాకు అభ్యర్థిని బరిలో దింపి, ఆ సీటును కోల్పోయి, పార్టీకి నష్టం చేకూర్చేవడం రాజకీయం కాదు.ఎన్నికల తర్వాత హైదరాబాద్‌లో అందరం కలిసి కూర్చుందాం. ఎన్టీ రామారావు పీరియడ్‌లో లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేసి సాధించాం. దాంతో కొంత మంది రాజకీయ నాయకులు ఎదిగారు. రాజకీయంగా రాబోయే రోజుల్లో చాలా పదవులు ఉంటాయి. చాలా అవకాశాలు ఉంటాయి. ముదిరాజ్ సామాజిక వర్గం పెద్దది కాబట్టి ఆ వర్గం నుంచి మనం నాయకులను తయారు చేసుకోవాలి. జిల్లాకు ఒకరిద్దరిని తయారు చేసుకుంటే పార్లమెంట్‌కు పెట్టుకోవచ్చు.. అసెంబ్లీకి పెట్టుకోవచ్చు. ఎమ్మెల్సీలు కూడా కావొచ్చు.. అలా చాలా అవకాశాలు ఉంటాయి. రాజేందర్ అటు పోయినా.. పెద్ద మనిషి కాసాని జ్ఞానేశ్వర్ పార్టీలో చేరడం మంచి పరిణామం అని సీఎం కేసీఆర్ అన్నారు.

## అమెరికా, న్యూయార్క్‌లా హైదరాబాద్ నగరం

హైదరాబాద్, నవంబర్ 3: హైదరాబాద్ నగరం అమెరికా, న్యూయార్క్‌లా తయారైందని రజనీకాంత్, సన్నీడియోల్, లయ అంటుంటే.. కాంగ్రెస్, బీజేపోళ్లకు మాత్రం అర్థమైతలేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. చివరకు గంగవ్వ కూడా దుబాయ్ కంటే హైదరాబాదే బాగుందని అన్నారని కేటీఆర్ తెలిపారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన గోవర్ధన్, హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, దాసోజు శ్రవణ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. తొమ్మిదిన్నరేండ్ల కింద రాష్ట్రం ఏర్పడ్డప్పుడు హైదరాబాద్‌లో చాలా మందికి అనుమానాలు ఉండే. ఏం జరుగుతది, ఎట్లయితది అని.. హైదరాబాద్ మహానగరం విశ్వనగరంగా ఎదిగే క్రమంలో ఒక్కొక్కటి చేసుకుంటూ పోతున్నాం. కరెంట్ సమస్యను పరిష్కరించుకున్నాం. 14 రోజులకు ఒకసారి నీళ్లు వచ్చే పరిస్థితి నుంచి, ట్యాంకర్లు బుక్ చేసుకునే పరిస్థితి నుంచి ఇవాళ రోజు తప్పించి రోజు నీళ్లు ఇచ్చుకుంటున్నాం. పంచాయితీలు, కొట్లాటలు అయితయి అనుకున్నకాడి నుంచి ఈ పదేండ్లలో కర్ఫ్యూ లేదు. చాలా పటిష్టంగా శాంతి భద్రతలు కాపాడుకున్నాం. హైదరాబాద్‌ను ప్రపంచంలోనే ఒక మంచి నగరంగా తీర్చిదిద్దుకునేందుకు ఎన్నో కొత్త వసతులు, కార్యక్రమాలు చేసుకుంటున్నాం అని కేటీఆర్ తెలిపారు.

### హుస్సేన్ సాగర్ ప్రాంతం ఎంతో అద్భుతం..

హుస్సేన్ సాగర్ వెంట పోతుంటే కొత్త నగరానికి వచ్చినట్లుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం, సెక్రటేరియట్, అమరుల స్మారకం.. ఎంతో అద్భుతంగా ఆ ప్రాంతాన్ని మార్చాయి. ఖైరతాబాద్ నియోజకవర్గం గొప్పగా మారింది. పంజాగుట్ట స్మశాన వాటిక ఇదివరకు ఎట్ల ఉండే.. ఇప్పుడు ఎట్ల ఉందో చూడండి. రోడ్లు బాగయ్యాయి. మోరిలు, పార్కులు బాగా చేసుకుంటున్నాం అని తెలిపారు.

### అమెరికా, న్యూయార్క్‌లా హైదరాబాద్..

హైదరాబాద్ నగరంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ వంటి కట్టడాలు అద్భుతంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. అమెరికా, న్యూయార్క్‌లా.. జోర్దార్ తయారైంది హైదరాబాద్. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్, గచ్చిబౌలి వెళ్తే హైదరాబాద్‌లో ఉన్నానా..? అమెరికాలోని న్యూయార్క్‌లో ఉన్నానా? అనే అనుభూతి కలిగిందని రజనీకాంత్ కూడా అన్నారు. బీజేపీ ఎంపీ సన్నీడియోల్ కూడా హైదరాబాద్‌కు వచ్చి.. హైదరాబాద్ ఎంత అందంగా అయిందంటే ఇల్లు కొనుక్కొని ఇక్కడే ఉండబుద్ధి అవుతుందన్నారు. తెలుగు యాక్టర్ లయ కూడా.. అమెరికాలో ఉండే లాస్ ఏంజెల్స్, పెద్ద పెద్ద నగరాల కంటే హైదరాబాదే బాగుంది.. జోర్దార్‌గా ఉందని కితాబిచ్చారు. ఇటీవలే గంగవ్వను కలిశాను. దుబాయ్ పోయాను అని చెప్పింది గంగవ్వ.. దుబాయ్ ఎట్ల ఉందని అడిగాను.. మన హైదరాబాద్‌లాగా ఉందని చెప్పింది. అందరికీ అర్థమవుతుంది కానీ.. కాంగ్రెస్, బీజేపోళ్లకు హైదరాబాద్ అభివృద్ధి అర్థమైతలేదు. అప్పుడే పుట్టిన పసిగుడ్డును చూసుకున్నట్టే తెలంగాణను కేసీఆర్ చూసుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు.




## బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ఎన్నారైల ప్రచారం : మహేష్ బిగాల



హైదరాబాద్, నవంబర్ 3:తెలంగాణాలో ఎలక్షన్ క్యాంపెయిన్ ప్రారంభమైంది. ఇటీవల మంత్రి కేటీఆర్‌తో జరిగిన ఎన్నారైల(ఔఖీఎ) సమావేశంలో క్షేత్ర స్థాయిలో ప్రచారంలో పాల్గొనాలని పిలుపునిస్తే ఎన్నారైలు వెల్లువలా వివిధ జిల్లాలలో పాల్గొంటున్నారని బీఆర్ఎస్ గ్లోబల్ ఎన్నారై కోఆర్డినేటర్ మహేష్ బిగాల(ఓజీష్ట్రవబష్త్ర ఃతిణజీశ్రీజీ) అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎన్నారైల మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఒక పక్క ప్రచారంలో బీఆర్ఎస్ దూసుకెళుతుంటే కాంగ్రెస్,బీజేపీ పార్టీలు మాత్రం ఇంకా అభ్యర్థులను ప్రకటించే దశలోనే ఉన్నాయని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష పార్టీలకు ఎజెండా లేదు. కేవలం కేసీఆర్‌ను తిట్టడమే వారి ఎజెండాగా పెట్టుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ పది పథకాలు గురించి ప్రచారం చేస్తుంటే, కాంగ్రెస్‌లో మాత్రం పది మంది సీఎం సీట్ల కోసం పోట్లాడుతున్నారన్నారు. తెలంగాణలో వచ్చేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఎన్నారైలంతా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తావన్నారు. ఎఫ్‌డీసీ చైర్మన్ అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ. .అభివృద్ధిలో తెలంగాణకి ఎన్నో అవార్డ్స్ వచ్చాయి. తెలంగాణ ప్రగతి కండ్లముందు కనపడుతున్నది. ఎన్నారైలు అంతా కలిసి బీఆర్ఎస్ గెలుపు కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, అశోక్ దూసరి, చందు తల్లా, పూర్ణ బైరి, విన్నీ గౌడ్, విష్ణు జైగుండా వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉబ్బలపల్లి నరసింహారావు నిరోషా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

## - ముఖ్యఅతిథిగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం స్థానిక 24వ డివిజన్ ఆలయం సందులో రిటైర్డ్ ఎస్ఐ ఉబ్బలపల్లి నరసింహారావు, ఉబ్బలపల్లి నిరోషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా రవాణాశాఖ మంత్రి బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై గతంలో ఖమ్మం ఇప్పుడు చూడండి..అభివృద్ధిని చూడండి..ఆలోచనలు చూడండి..గడికి ఒక పార్టీ పూట ఒక పార్టీ మార్చే నాయకులను కాకుండా అవకాశ కోసం వచ్చే వారిని కాకుండా నిరంతరం మీ వెంట ఉండి ప్రజలతోనే ఉంటూ అభివృద్ధిని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీని కారు గుర్తును మళ్లీ అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ప్రార్థించిన పువ్వాడ అజయ్ ఖమ్మంలోని 24వ డివిజన్ కి అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి పరిచిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అని అజయ్ అన్నారు. అందరూ మాటలు చెబుతున్నారు కానీ వారు చేసింది ఏమీ లేదు కాబట్టి మీరు మంచి హృదయంతో ఆలోచించి అభివృద్ధిని గెలిపించాలని పువ్వాడ అజయ్ కోరినారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు నగర మేయర్ నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, టిఆర్ఎస్ నాయకులు పల్లా రాజశేఖర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వరద నరసింహారావు, పారా నాగేశ్వరరావు, పోలీస్ వెంకన్న, పారా సత్యం, పిల్లి విజయ పాల్, రెహమాన్, యూత్ లీడర్ పారా ఉదయ్, సురేష్ మీసాల, నరేష్, రవి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ సమ్మేళాన్ని జయప్రదం చేసినారు.

# ఉత్కంఠంగామారిన వైరా నియోజకవర్గ కాంగ్రెస్ సీటు..!

## - నువ్వానేనా అన్నట్లు ఢిల్లీలోప్రధాన అభ్యర్థులు
## - రాహుల్ యాత్ర ముగిశాకే అభ్యర్థి లిస్టు ఖరారయ్యేఅవకాశం
## - ఎవరికివారే ప్రచారరథం సిద్ధంచేసిన వైనం

ఖమ్మం, నవంబర్ 3:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మంజిల్లా వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నేటికీ ఖరారు కాకపోవడంతో కార్యకర్తల్లో ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే అధిష్టానం రెండు లిస్టులను విడుదల చేసినప్పటికీ పొత్తులో భాగంగా వైరా నియోజకవర్గం వామపక్షాలు కోరుతుందటంతో కాంగ్రెస్ పొత్తు విషయం తేలేవరకు అభ్యర్థి పేరు ఖరారు చేయకపోవడంతో కార్యకర్తల్లో అల జడలు మొదలయ్యాయి. ఇప్పుడు పొత్తు లేదని తెలియడంతో ప్రధాన అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లుగా ఢిల్లీలో కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో తిష్ట వేసి టికెట్ కోసం పడరాని కష్టాలు పడుతున్నట్లు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల, ఏన్కూర్, జూలూరుపాడు, కారేపల్లి మండలాలలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇప్పటికే కాంగ్రెస్ లోకి భారీ స్థాయిలో చేరడంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా వైరా నియోజకవర్గం లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ప్రధాన అభ్యర్థుల్లో నమ్మకం ఉండటంతో ఎవరు తగ్గేది లేదు అన్నట్లుగా విశ్వప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అసెంబ్లీ ఎన్నికల ఆసన్నమయ్యే కొద్దీ నియోజకవర్గంలో ఉన్న మండలాల్లో కార్యకర్తల్లో ఉత్కంఠంగ మారటం కొందరు ప్రధాన అభ్యర్థులు ప్రచారాల రథాలను సైతం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది. వైరా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారుతుండటంలో సందేహం లేదు. అందుకే అభ్యర్థులు పోటా పోటీ పడటం జరుగుతుందని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు. ఏదేమైనా వైరా కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడంలో అధిష్టానానికి సైతం సవాలుగా మారిందని తెలుస్తుంది. రాహుల్ గాంధీ యాత్ర ముగిశాకే మూడవ లిస్టులో వైరా అభ్యర్థి పేరు ఖరారు చేసే అవకాశం ఉందంటూ సమాచారం, ఇది ఇలా ఉండగా నియోజకవర్గ కార్యకర్తలు మాత్రం వర్గాలకు అతీతంగా, అధిష్టానినీ, ఆశీస్సులతో ముందుకొస్తున్న ఆంగోతు శ్రీమన్నారాయణ(శివాజీ) కే ఖచ్చితంగా సీట్ వచ్చే అవకాశం ఉందని చెప్పవచ్చు. ఇదే విషయం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

# బీజేపీలోకి సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు..



మెదక్, నవంబర్ 3:సాక్షాత్తు సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోని పారిశ్రామిక వాడ మేజర్ పంచాయతీ కాళ్లకల్ సర్పంచ్, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, ఎంపిటిసి నత్తి లావణ్య మల్లేష్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు నరేష్ గుప్తా, నత్తి బాల్ రాజ్ ముదిరాజ్, కుమ్మరి నాగరాజు, ఆంజనేయులు, పలువురు నాయకుల తో కలిసి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్, గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో శుక్రవారం బీజేపీలో చేరారు. ఈసందర్భంగా సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం లో సర్పంచులకు, నాయకుల సమస్యలు చెప్పుకోవడానికి ఎమ్మెల్యే, సీఎం ఎప్పుడూ అందుబాట ులో లేకపోతే నియోజకవర్గ సమస్యలు ఎలా పరిష్కారవుతాయని అన్నారు. అలాగే గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు అప్పులు చేసి బిల్లులు రాకపోవడంతో సూసైడ్ చేసుకున్న సర్పంచుల కుటుంబీకులను పరామర్శి ంచిన నాదుడే కరువైయ్యారన్నారు. ప్రస్తుతం ఉన్న బీఆర్ఎస్ నాయకులు తూతూ మంత్రంగా అసంపూర్తితోనే పనిచేసు న్నారని, ఇష్టం లేని సంసారం ఎక్కువ రోజులు నిలవదన్నారు. రాష్ట్ర వ్యాప్తం గా 65 లక్షలకు పైగా ఉన్న ముదిరాజ్ లకు బీఆర్ఎస్ పార్టీలో గుర్తింపు లేకుండా పోయిందని, బీసీలకు టికెట్లు కేటాయించడంతోనే పార్టీలో బీసీలలో అసంపూర్తి మొదలైందని గజ్వేల్ లో ఎక్కువ శాతం ఉన్న బీసీ ఓటర్లు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి బీసీ నాయకుడు ఈటెల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించి బీజేపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేలా బీసీ వర్గం, ముదిరాజ్ కులస్థులం కృషి చేస్తామని తెలిపారు.

పేరుకే సర్పంచులం.. ప్రభుత్వంలో ఎలాంటి గుర్తింపు లేదు..

గ్రామాల్లో పేరుకు మాత్రమే సర్పంచులం అని గ్రామస్థులకు కనీసం పెన్షన్ కూడా ఇప్పించే అధికారం కూడా లేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారని, బీసీ బంధు, దళిత బంధు, గృహ లక్ష్మి పథకాలు వినడమే తప్ప ఒక్క నిరుపేద కుటుంబీకులకు కూడా సర్పంచులం, ఎంపిటిసిలం ఇవ్వలేకపోయామన్నారు. అధికార పార్టీలో ఉండగా అధికార పార్టీలో ఉన్న సర్పంచ్ లను అధికారులు ఏ చిన్న తప్పు దొర్లినా దీనికి సర్పంచ్ లను బాధ్యులుగా చేసి సర్పంచ్ లను సస్పెండ్ చెయ్యడంతో ప్రజల్లో చులకన భావం ఏర్పడిందని సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ అవేదన వ్యక్తం చేశారు.

# బీసీలకు అన్యాయం చేసింది ముమ్మాటికి ఆ రెండు పార్టీలే : మంత్రి సత్యవతి రాథోడ్




మహబూబాబాద్, నవంబర్ 3:(నేటినిజం ప్రతినిధి): సీఎం కేసీఆర్ పాలన ఈ రాష్ట్రానికి శ్రీరామరక్ష. రాష్ట్రంలోని పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గూడూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఈటల రాజేందర్‌కు గుర్తింపు ఇచ్చి క్యాబినెట్లో హోదా కల్పిస్తే పార్టీకి ద్రోహం చేశారు. బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా ఫీలవుతున్న ఈటల ఇష్టం వచ్చిన హామీలు ఇస్తున్నారు.

ఈటల రాజేందర్ వ్యక్తిగత హామీలను ప్రజలు నమ్మరన్నారు. బీసీలకు అన్యాయం చేసింది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలని మండిపడ్డారు. దేశాన్ని 75 ఏండ్లు పాలించిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బీసీలకు, దళితులకు ఉపయోగపడే ఒక్క సంక్షేమ పథకం ప్రవేశపెట్టక పోవడం సిగ్గుచేటన్నారు. తండాలను గ్రామపంచాయతీలు చేసి, గిరిజన రిజర్వేషన్ 10 శాతం పెంచి, పోడు భూముల పట్టాలు అందించిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని ప్రశంసించారు.

కాంగ్రెస్ పార్టీకి దేశంలో గ్యారంటీ లేదు. ఆ పార్టీ నాయకులకు ఇచ్చే హామీలకు గ్యారెంటీ ఉండదని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ కృషితో మానుకోట అభివృద్ధి చెందింది. కాంగ్రెస్ అభ్యర్థిగా మురళి నాయక్‌తది పదవీ వ్యామోహం తప్పా పేదలకు సాయం చేయాలనే ఆలోచన లేదు. వీరి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి శంకర్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాలోత్ కవిత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి మండల కో ఆప్షన్ మెంబర్ ఖాసీం, ఎంపీటీసీ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతిలో పెట్టొద్దు : మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, నవంబర్ 3:యాభై ఏండ్లుగా తెలంగాణకు రోడ్లు, నీళ్లు, కరెంటు తేని మోసగాళ్ల పార్టీలు కాంగ్రెస్, బీజేపీ అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కొత్తపల్లి మండలం నాగుల మల్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. గ్రామస్థులు గంగుల కు ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర చేసి ఇంటింటికి తిరుగుతూ ఓటును అభ్యర్థించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతిల్లో పెట్టకండి, తెలంగాణను మరింత అభివృద్ధి చేసుకోవడానికి కేసీఆర్ చేతుల్లో పెట్టాలని ఆయన కోరారు. గతంలో మన తాతలు ఆంధ్రలో కలపడం వల్ల 60ఏండ్లు అరిగోస పడ్డామని, అరవై ఏళ్లు వెనకబాటుకు గురయ్యామని, ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీలకు ఓటేసి అదే తప్పును మళ్లీ మనం చేయొద్దని వేడుకున్నారు. గత ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయిన బీజేపీ అభ్యర్థి తర్వాత ఎంపీగా గెలిపించారు.

కానీ ఏనాడైనా మీ సమస్యల కోసం మీ దగ్గరికి వచ్చారా అని ప్రశ్నించారు. మళ్లీ నేడు ఓట్లకోసం వస్తున్నాడని, ఇలాంటి వాళ్లపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనునిత్యం అందుబాటులో ఉంటూ స్థానికంగా నీళ్లు, కరెంటు తెచ్చి రోడ్లు వేయించి, వాటి రిపేర్లను సైతం చేయిస్తూ మీ సేవ చేస్తున్న వ్యక్తిగా మరోసారి స్థానికంగా ఉండే తనకు అవకాశం ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

జనగామ, నవంబర్ 3: పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ లోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా సపాలకుర్తి నియోజకవర్గం, పెద్దవంగర మండలం, పోచంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ కనుకుంట్ల నరేష్, యూత్ నాయకులు రాంపెల్లి హరీష్, సుధాగాని అశోక్, సుధాగాని శ్రీకాంత్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే తొర్రూరు మండలం, ఫత్తేపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎస్.కే జానీమియా ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరగ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఢిల్లీలో తీవ్ర వాయుకాలుష్యం

న్యూఢిల్లీ, నవంబర్ 3:దేశ రాజధాని దిల్లీలో వాయునాణ్యత రోజురోజుకు భారీగా క్షీణిస్తోంది. చాలా ప్రాంతాల్లో దట్టంగా పొగ మంచు అలుముకోవడంతో రోడ్లు, భవనాలు కంటికి కనిపించకుండా పోయాయి. మహానగరంలోని పలు ప్రాంతాల్లో వాయునాణ్యత సూచీ 400 దాటి ప్రమాదకర స్థాయికి చేరడంతో ఆందోళనకర పరిస్థితులు తలెత్తాయి. ఆనంద్ విహార్ ప్రాంతంలో యాంటీ- స్మోగ్ గన్‌లతో అధికారులు నీటి తుంపరను చల్లి.. పొగ మంచును తగ్గించే చర్యలు చేపట్టారు. మరోవైపు వాయు నాణ్యత క్షీణించడంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# తండాల తలరాతలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే : మంత్రి ఎర్రబెల్లి

జనగామ, నవంబర్ 3 : తండాల తలరాతలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని, అలాంటి కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని మంత్రి, ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి మండలం దుబ్బతండా, గుడికుంట తండాల్లో తండా బాట నిర్వహించారు. పార్టీ జెండాలు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయా తండాల్లో వేర్వేరుగా జరిగిన ప్రచార సభలలో మంత్రి మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో గూడాలకు మహర్దశ పట్టిందన్నారు. నేడు స్వంతంత్ర పాలన సాగించుకుంటూ గ్రామ పంచాయతీలుగా వెలుగొందుతున్నాయని పేర్కొన్నారు.

నాడు 7శాతమే రిజర్వేషన్లు ఉంటే.. నేడు కేసీఆర్ సీఎం అయ్యాక 12శాతానికి రిజర్వేషన్లు పెంచారు. గ్రామాలకు దీటుగా గిరిజన తండాల అభివృద్ధి పరచిన ఘనత మన బీఆర్ఎస్ ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. ఎస్టీలలో వర్గీకరణ చిచ్చుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నాడు. తండాలకు ఓట్ల కోసం వచ్చే ఆ పార్టీ నాయకులను తరిమికొట్టండని పిలుపునిచ్చారు.

తెలంగాణకు ముందు రాష్ట్రంలో తండాలు ఎలా ఉండేవి? ఇప్పుడు ఎలా ఉన్నాయో విశ్లేషించుకోవాలి. తమ పరిపాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఇవ్వని హామీలు, తెలంగాణలో కాంగ్రెస్ ఇస్తున్నది. అక్కడ లేనిది ఇక్కడ ఇస్తామంటే నమ్మాలా? ఆ పార్టీ ని నమ్ముకుంటే నట్టేట మునిగినట్లే!. కాంగ్రెస్ వచ్చేది లేదు. ఇచ్చేది లేదు అన్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను పార్టీ ని గెలిపించాలన్నారు.

# సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో ముగిసిన రాజశ్యామల యాగం

సిద్దిపేట , నవంబర్ 3:ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం ముగిసింది. వైదిక నియమాలను అనుసరిస్తూ మూడు రోజులపాటు యాగాన్ని నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం మహా పూర్ణాహుతితో యాగ క్రతువు పూర్తయింది.

తెలంగాణ ప్రజలందరినీ రాజశ్యామల అమ్మవారు అనుగ్రహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ యాగాన్ని నిర్వహించారని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కంకణం కట్టుకున్న నాయకుడు కేసీఆర్ అని ప్రశంసించారు. సశాస్త్రీయంగా యాగాన్ని పూర్తి చేసామని స్పష్టం చేసారు. ఈ యాగంతో తెలంగాణలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం అవుతుందని చెప్పారు. మహా పూర్ణాహుతి అనంతరం యాగంలో మంత్రించిన జలాలను కేసీఆర్ దంపతులపై చల్లారు. యాగ భస్మాన్ని కేసీఆర్ నుదుట దిద్దారు

యాగశాలలో రాజశ్యామల అమ్మవారు శుక్రవారం నర్తనకాళి అలంకరణలో దర్శనమిచ్చింది. వేకువజాము నుంచే రాజశ్యామల, సుబ్రహ్మణ్యేశ్వర మూల మంత్రాల హవనం ప్రారంభమైంది. పూర్ణాహుతి ముహూర్త సమయానికి నిర్దిష్ట సంఖ్యలో హవనాలను పూర్తి చేసారు. మహా పూర్ణాహుతిలో కేసీఆర్ దంపతులతో పాటు బంధుమిత్రులు, సన్నిహితులు పాల్గొన్నారు.

పూర్ణాహుతిలో వినియోగించే పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలకు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర సమక్షంలో కేసీఆర్ దంపతులు పూజలు చేసారు. అష్టదిక్పాలకులకు ఆర్ఘ్యం సమర్పించారు. అనంతరం పూర్ణాహుతి జరిపారు. కేసీఆర్ దంపతులు ధరించిన కంకణాలను విసర్జించడం ద్వారా యాగం పూర్తయింది.

# పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నేత పరికపల్లి




ఖమ్మం, నవంబర్ 3:(నేటినిజం ప్రతినిధి): పెద్దమునగాల గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన కొణిజర్ల మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద మునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనువాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... సుంకర కోటమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె కమ్యూనిస్ట్ పార్టీ సిద్ధాంతాలతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని ఉన్నన్ని రోజులు కమ్యూనిస్ట్ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేశారని తను అందరికీ ఆదర్శ ప్రాయం అని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కొరారు. ఏస్సీ కాలనీలో అనారోగ్యముతో బాధపడుతున్న ఇలపోగు భాగ్యమ్మని పరామర్శించి ఆధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మరికంటి ఎల్లయ్య, సోల శ్రీను, దాసరి వీరబాబు, గంజి రాము, పల్లెకంటి నరేష్, తలారి చిన్న గురవయ్య, అర్జున్, కిరణ్, మదార్ తదితరులున్నారు.

# తెలంగాణ ద్రోహులంతా ఏకమైండ్రు.. వాళ్లతో జాగ్రత్త..

## -సంగారెడ్డిలో హరీష్‌రావు సంచలన వ్యాఖ్యలు!

సంగారెడ్డి నవంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: కాంగ్రెస్, బీజేపీలపై మంత్రి హరీష్‌రావు విమర్శల వర్షం కురిపించారు. సంగారెడ్డిలో పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను భారీ మెజారిటీతో గెలిచించాలని కోరారు. మంత్రి ఇంకా ఏమన్నారంటే.. 'ఖర్గే సంగారెడ్డికి వస్తే ఆయన బహిరంగసభకు ఇప్పుడు మన పార్టీ మీటింగ్‌కు వచ్చిన కార్యకర్తల ంత మంది గూడా రాలేరు. అది మన బలం. మనం గట్టిగ కార్యరంగంలోకి దిగితే జగ్గారెడ్డి గాల్లో కొట్టుకుపోతడు. సంగారెడ్డిలో అభివృద్ధి కొనసాగాలంటే గులాబీ జెండా ఎగరాలె. ఇటీవల రాష్ట్రంల కొన్ని సర్వేలు వచ్చినయ్. ఆ సర్వేలు హ్యాట్రిక్ సీఎం కేసీఆరే అని చెప్పినయ్. సంగారెడ్డిలో గులాబీ జెండా ఉంటే అభివృద్ధిలో దూసుకు పోవచ్చు' అని చెప్పారు. 'జగ్గారెడ్డి గత ఎన్నికలప్పుడు మందుతాగి సత్తనని చెప్పి ఓట్లు దండుకున్నడు. గల్లీకి ఒక ఏటీఎం పెడుత, ఇంటికో కార్డు ఇస్త, ఎన్ని పైసలు కావాలంటే అన్ని డ్రా చేసుకోవచ్చు అని చెప్పిండు. మరి ఏటీఎంలు పెట్టిండ్రా..? కార్డులు వచ్చినయా..? ఇండ్లు వస్తయన్నడు, ప్లాట్లు వస్తయన్నడు. వచ్చినయా..? ఒక్క పనన్న జరిగిందా..? ఈ ఐదేళ్లలో జగ్గారెడ్డి కనీసం ఒక్కసారి కూడా పోని ఊర్లు నియోజకవర్గంలో ఎన్నో ఉన్నయ్. కరోనా వచ్చినప్పుడు పోలే, మంచికి పోలే, చెడుకు పోలే. సంగారెడ్డి ప్రజలకు ఇప్పుడు జగ్గారెడ్డి సంగతి అర్థమయ్యింది. బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌రెడ్డిని గత ఎన్నికల్లో ఓడించినా కష్టకాలంలో ప్రజలకు అండగా ఉన్నడు. రెమిడిసివేర్ ఇంజక్షన్‌లు తెప్పించి ప్రజలను కాపాడిండు. ప్రజలకు కరోనా సందర్భంగా ఎన్నో కిట్లు ఇచ్చిండు. గెలిచిన జగ్గారెడ్డి పత్తాలేకుండా పోయినా ఓడిన చింతా ప్రభాకర్ మాత్రం ప్రజల మధ్య ఉన్నడు' అని మంత్రి ప్రశంసించారు.'మన సీఎం కేసీఆర్ రూ. 570 కోట్లతో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఇచ్చిండు. నర్సింగ్ కాలేజీ ఇచ్చిండు. ఇయ్యాల సంగారెడ్డి పట్టణంలో, సదాశివపేట పట్టణంలో ఎన్ని అభివృద్ధి పనులు జరిగినయో మీకందరికీ తెలుసు. జగ్గారెడ్డి తెలంగాణ ద్రోహి. నాడు సంగారెడ్డిని కర్ణాటకల కలపాలన్నడు. తెలంగాణ రాష్ట్రం వద్దంటే వద్దన్నడు. తెలంగాణ వ్యతిరేకులతోటి చేతులు కలిపిండు. తెలంగాణ ద్రోహులు పవన్ కళ్యాణ్, వైఎస్ శర్మిలతోటి బీజేపీ, కాంగ్రెస్ అంటకాగుతున్నయ్. బీజేపీతోటి పవన్ కళ్యాణ్ చేతులు కలుపుతున్నడు. కాంగ్రెస్‌తోటి శర్మిల చేతులు కలుపుతున్నది. చంద్రబాబు నాయుడు తెలంగాణలో పోటీ చేయకుండా లోపాయికారిగా బీజేపీకి, కాంగ్రెస్‌కు సహకరిస్తున్నడు. ఇప్పుడు తెలంగాణ ద్రోహులంతా కాంగ్రెస్, బీజేపీ ముసుగులో ఒక్కటయ్యిండ్రు. ఈ ద్రోహులతో మనం జాగ్రత్తగా ఉండాలి. లేదంటే తెలంగాణ ఆగమైతది' అని మంత్రి హరీష్‌రావు హెచ్చరించాడు.

# నడిరోడ్డుపై నలుగురు కొడుకుల తండ్రి






ఖమ్మం, నవంబర్ 3:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మంజిల్లా ఎర్రుపాలెం మండలం కండ్రిక గ్రామానికి చెందిన మాలోతు చంద్రు మూడు రోజుల నుండి మీనవోలు పెట్రోల్ బంకు వద్ద ఉన్న బ్రిడ్జిపైన నడి రోడ్డుపై పడుకొని ఉండగా అసలే ముఖ్య రహదారి కావటం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండి కూడా అందరూ చూస్తూ ఉన్నారు కానీ ఎవరు తన పరిస్థితిని తెలుసుకోలేదు పట్టించుకోలేదు. విజయవాడ నుండి మధిర వెళ్లే రహదారి కావడంతో ఒక విలేఖరి, మధిరకు చెందిన స్థానికులు అటుగా వెళుతూ అతని పరిస్థితి గమనించి ఆర్కే ఫౌండేషన్ వారికి తెలియజేయగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న డాక్టర్ దోర్నాల రామకృష్ణ ఎర్రుపాలెం ఎస్ఐ ఎం. సురేష్ సూచనలతో సదరు మాలోతు చంద్రు అనే వృద్ధుడిని వైద్య చికిత్సల అనంతరం ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమానికి తరలించడం జరిగింది. వృద్ధుని వివరాలు సేకరించగా కండ్రిక గ్రామం అని నలుగురు కొడుకులు ఉన్నారని ఇంటి వద్ద కుటుంబ సమస్యలతో ఆరోగ్యం సహకరించక బయటకు వచ్చానని మూడు రోజుల నుండి బ్రిడ్జిపైనే ఉంటున్నానని తెలియజేశాడు.

# గులాబి గూటికి జిల్లా మావోయిస్టు కమిటీ మాజీ సభ్యురాలు నెరెళ్ల జ్యోతి

## -బీఆర్ఎస్ అభ్యర్థి 'చెల్మెడ' సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిక



ఖమ్మం, నవంబర్ 3:(నేటినిజం ప్రతినిధి): కొనరావుపేట మండలం శివంగలపల్లికి చెందిన మావోయిస్టు పార్టీ జిల్లా కమిటీ మాజీ సభ్యురాలు నెరెళ్ల జ్యోతి అలియాస్ జ్యోతక్క శుక్రవారం వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరింది. పార్టీలో చేరిన నెరెళ్ళ జ్యోతికి జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డి, లక్ష్మి నరసింహా రావులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలతో పోలిస్తే తెలంగాణ ఉద్యమ పార్టీగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే పార్టీగా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం గుర్తింపు పొందిందని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలంటే బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమని భావించి, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసే గులాబీ గూటిలో చేరినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా సుమారు 19ఏండ్ల పాటు మావోయిస్టు పార్టీలో జిల్లా కమిటీ సభ్యురాలిగా, తెలంగాణ ప్రెస్ ఇంచార్జ్ గా వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించిన జ్యోతి ఇటీవలే పార్టీని వీడిన సంగతి తెలిసిందే.

# ఏజెన్సీలో మెచ్చా ప్రచార హోరు

ఖమ్మం, నవంబర్ 3: అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఏజెన్సీలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆయనతో నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని మద్దిరావమ్మ సెంటర్లో పలువురు ఇతర పార్టీలకు చెందిన నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అక్కడ స్థానికులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి ఎమ్మెల్యే జాతర సందర్భంగా ఆడి పాడి సందడి చేశారు. అనంతరం ఎమ్మెల్యే అక్కడ నుండి రామన్నగూడెం, అనంతరం, గాండ్లగూడెం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రచారంలో ఆకర్షితులైన ప్రజలు తమకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మరలా మీరే ఎమ్మెల్యేగా గెలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ప్రజాప్రతి నిధులు, బీఆర్ఎస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# నీతిగా నిజాయితీగా నిక్కచ్చిగా ఉన్న వారిని ఎన్నికల్లో గెలిపించుకోండి

## -మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



తిరుమల నవంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలుగు రాష్ట్రాల రాజకీయాలపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు తిరుమల శ్రీవారి దర్శానానికి వెళ్తూ.. రేణిగుంట ఎయిర్ పోర్టులో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల రాజకీయాలు వెంకన్న ఆదాయం గురించి ప్రస్తావన తెచ్చారు. అంతేకాదు.. ప్రజలకు పలు సూచనలు, సలహాలు కూడా చేశారు...


నీతిగా నిజాయితీగా నిక్కచ్చిగా ఉన్న వారిని ఎన్నికల్లో గెలిపించుకోండి. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోండి. అవినీతి అక్రమాలకు పాల్పడని వారిని ఎన్నుకోండి. కులానికి ధనానికి కాకుండా వ్యక్తి యొక్క గుణానికి ఓటు వేయండి. తాత్కాలిక ప్రలోభాలకు ఎవరూ లోను కాకండి.. అలా లోనైతే ఐదేళ్లు పాటు ఇబ్బంది పడాల్సి ఉంటుంది. దేవుని సొమ్మును టీటీడీ హిందూ ధార్మిక సంస్థలకు వినియోగించాలి. పురాతన దేవాలయాల పునరుద్ధనకు స్వామి వారి ఆదాయాన్ని ఖర్చు చేయండి' అని వెంకయ్య నాయుడు చెప్పుకొచ్చారు. రాజకీయాల గురించి మాట్లాడాల్సి వచ్చినప్పుడల్లా నేతలకు, ప్రజలకు, యువతకు వెంకయ్య కీలక సూచనలు, సలహాలు చేస్తూ వస్తున్నారు. అంతేకాదు.. అస్తమానూ పార్టీలు మారే నేతలకు కూడా పరోక్షంగా గట్టిగానే చురకలు కూడా అంటిస్తున్నారు.

ఆ మధ్య.. హైదరాబాద్‌లో నిర్వహించిన సిటిజన్ యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి వెంకయ్య ముఖ్య అతిథిగా హాజరై.. ఓ వ్యక్తి పార్టీ మారితే ఆ పార్టీలో ఉన్నప్పుడు వచ్చిన పదవికి కూడా రాజీనామా చేయాల్సిన అవకాశం ఉందన్నారు. పార్టీల ఫిరాయింపులు, ఓట్ల కోసం నోట్లు ఖర్చుపెట్టటం లాంటి అంశాలపై మాట్లాడారు. యువత రాజకీయాల్లోకి రావాలని వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు. రాజకీయాల్లోకి రావాలంటే.. బ్యాగ్రౌండ్ అవసరం లేదన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తే.. రాజకీయాల్లో రాణించగలుగుతామని చెప్పుకొచ్చారు. కోట్లు లేకపోతే ఓట్లు రావన్న పరిస్థితి ప్రస్తుత రాజకీయాల్లో ఏర్పడిందన్నారు. భుజం మీద కండువా మార్చినంత ఈజీగా నేతలు పార్టీలు మారుతున్నారని చెప్పుకొచ్చారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా బీఆర్ఎస్ పథకాలు

## -రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

## -కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించండి -చల్మెడ లక్ష్మీనరసింహారావు



రాజన్న సిరిసిల్ల, నవంబర్3:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల, చెక్కపల్లి, అచ్చన్న పల్లి గ్రామాల్లో జడ్పీ చైర్పర్సన్ అరుణ రాఘవరెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డిలతో కలిసి వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు గడపగడపకు గులాబీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో గ్రామస్తులను ఉద్దేశించి చల్మెడ మాట్లాడారు. పేద ప్రజలతో పాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ అన్ని వర్గాల ప్రజలకు బ్రతుకులపై భరోసా కల్పిస్తున్న బిఆర్ఎస్ పార్టీకే మళ్ళీ ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కాకముందు పరిస్థితులు ఎలా ఉండే నేడు రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలు ఆలోచించాలని సూచించారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అడుగడుగునా అన్యాయాలు జరిగితే, నీళ్లు నిధులు నియామకాల పేరిట కొట్లాడి సాధించుకున్న తెలంగాణను నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాట నిజం అవునా కాదా అనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. రాబోయే రోజుల్లోనూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలన్న, అభివృద్ధి సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలన్న మళ్లీ ఒకసారి బి.ఆర్.ఎస్ పార్టీకి అధికారం ఇచ్చి సీఎం కేసీఆర్ ను మూడవసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్నానని, ఎవరెవరో వచ్చి ఏమేమో చెబుతారని, కన్నీళ్లు పెట్టుకుంటూ ఓట్లు అడుగుతారని, అలాంటి వారిని ఓట్లు వేయవదని, ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే ఎదురుగట్ల గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కల్యాణ మండప నిర్మాణంతో పాటు ఆయా గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లోకి వెళ్లిన చల్మెడకు మహిళ సోదరీమణులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని చల్మెడ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఏష వాణి-తిరుపతి, ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, ప్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడీ, పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సర్పంచులు జైపాల్ రెడ్డి ,లక్ష్మి-దేవరాజ్, తిరుపతి,ఎంపిటిసిలు వెలమ నర్సవ్వ-బాల్ రెడ్డి, మల్లారం తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లుతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటీసీలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

## -తెలుగుదేశం మాజీ నాయకులు పులి రాంబాబు, ముంజ ఉపేందర్

## -కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరిక



రాజన్న సిరిసిల్ల, నవంబర్3:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ తెలుగుదేశం ఇంచార్జి పులి రాంబాబు,రాష్ట్ర కార్యదర్శి ముంజ ఉపేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ముప్పిడి శ్రీధర్,రాష్ట్ర యువత నాయకుడు వలి మహ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కిషన్, ప్రవీణ్ గౌడ్, రమేష్, 200 మంది కార్యకర్తలతో శుక్రవారం రోజున వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో గత 30 ఏండ్లుగా వివిధ హోదాల్లో పని చేసి నేడు వేములవాడ ఎమ్మెల్యే గా అది శ్రీనివాస్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. వేములవాడ గడ్డపై అగ్రకులాలు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. ఒక బీసీ బిడ్డ వేములవాడ నియోజకవర్గంలో ఎదగడం ఓర్వలేక దాడులకు దిగుతున్నారని, కానీ ఎవరూ ఎన్ని కుట్రలు చేసిన వేములవాడ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. యువత కాంగ్రెస్ పార్టీ గెలుపుకై పాటు పడాలని, కాంగ్రెస్ పార్టీతోనే యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు వస్తాయని, మార్పు వేములవాడ నియజకవర్గం నుండే మొదలు కావాలని యువతకు పిలుపునిచ్చారు. నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ ను గెలిపించాలని కోరారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలి

## -నామినేషన్లకు సర్వం సిద్ధం

## - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 3, నేటి నిజం ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను స్వేచ్ఛయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించనున్నామని, ఇందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి కోరారు. శుక్రవారం ఎన్నికల సంఘం ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ జారీ తో వేములవాడ , సిరిసిల్ల నియోజకవర్గ కేంద్రాలలో నామినేషన్ ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో ఎస్పీ అఖిల్‌మహాజన్‌తో కలిసి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఈ నెల 3న నామినేషన్ ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమయ్యిందన్నారు. ఈ నెల 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 13న నామినేషన్ల స్క్రూటినీ చేస్తారు. 15వ తేదీ వరకు నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు అవకాశం కల్పిస్తారన్నారు. అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. 15 రోజులపాటు అభ్యర్థుల ప్రచారాల తర్వాత 30న పోలింగ్ నిర్వహిస్తారు. డిసెంబరు 3న ఓట్ల లెక్కింపును చేపట్టి లెక్కింపు పూర్తికాగానే గెలిచిన అభ్యర్థులను ప్రకటిస్తారనీ జిల్లా కలెక్టర్ తెలిపారు.

నామినేషన్ల స్వీకరణ కోసం సిరిసిల్ల , వేములవాడ నియోజకవర్గ కేంద్రాల్లో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందన్నారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో నామినేషన్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను, నామినేషన్ పత్రాలు అందించే కౌంటర్లను, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్లను, కంట్రోల్ రూంలను, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసిందన్నారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు వారి నామినేషన్ పత్రాలను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుందన్నారు. సువిధ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ అప్లికేషన్ సక్సెస్ అయిన తర్వాత వచ్చే పత్రాలపై అభ్యర్థి స్వయంగా సంతకం చేసి కాపీలను రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుందన్నారు.

నామినేషన్ దాఖలు చేయడానికి ఒకరోజు ముందే అభ్యర్థి తన పేరున ఎన్నికల ఖర్చు కోసం కొత్తగా బ్యాంకు ఖాతాను ప్రారంభించి ఖాతాకు సంబంధించిన వివరాలను ఆర్‌వో కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ వేసే గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీలకు చెందిన అభ్యర్థులు ఒక ప్రతిపాదకుడిని, ఇండిపెండెంట్లు, రిజిస్టర్ పార్టీలకు చెందిన అభ్యర్థులు పదిమంది ప్రతిపాదకుల సంతకాలను సమర్పించాల్సి ఉంటుందన్నారు. ప్రతిపాదకులందరు సంబంధిత నియోజకవర్గానికి చెందిన ఓటర్లయి ఉండాలన్నారు. ప్రతిపాదకులు నిరక్షరాస్యులైన పక్షంలో ఆర్‌వో సమక్షంలోనే వేలిముద్ర వేయాల్సి ఉంటుందన్నారు. రిజర్వుడ్ నియోజక వర్గాలకు చెందిన అభ్యర్థులు నామినేషన్‌తోపాటు కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ధ్రువ పత్రాలు అందుబాటులో లేకుంటే స్క్రూటీని సమయానికి ఆర్వో కార్యాలయంలో వాటిని అందజేయా లనారు. జనరల్ అభ్యర్థులు 10 వేల రూపాయలు, ఎస్సీ అభ్యర్థులు 5 వేల రూపాయలు చెక్, చలానా రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాలన్నారు.

### నామినేషన్లు వేసే అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ సూచనలు..

- ఈ నెల 3 వ తేదీ నుంచి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్ స్వీకరణ.

-ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు నామినేషన్ స్వీకరణ.

-నామినేషన్ దాఖలు చేసే సమయంలో రిటర్నింగ్ ఆఫీసర్ వద్దకు అభ్యర్థి వెంట

నలుగురికి అనుమతి.

- నామినేషన్ పత్రాలతో పాటు ఆస్తులు, అప్పులు, క్రిమినల్ కేసులు, విద్యా

అర్హత వివరాలు పత్రాలను దాఖలు చేయాలి.

- నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి దాఖలుకు ఒకరోజు ముందు కొత్త బ్యాంక్

అకౌంట్ చేసి ఈసీకి వెల్లడించాలి.

-కొత్త బ్యాంక్ అకౌంట్ లోనే అభ్యర్థి ఖర్చు వివరాలను తెలపాలి

-సువిధా యాప్ ద్వారా నామినేషన్ దాఖలు సదుపాయం కల్పించిన ఎన్నికల సంఘం

ఆన్లైన్ లో దాఖలు తరువాత పత్రాలను ఆర్ ఓ కు అప్పగించాలి.

-ప్రతిరోజు సాయంత్రం 3 గంటల తరువాత రోజువారీ నామినేషన్ వివరాలువెల్లడించనున్న ఆర్వో.

-ప్రతిరోజు నామినేషన్ పత్రాలతో పాటు అఫిడేవిట్ పత్రాలను డిస్ప్లే చేయనున్న ఆర్వో.

-నామినేషన్ దాఖలు చేసిన ప్రతి .-అభ్యర్థి అఫిడవిట్ పత్రాలను 24గంటల్లోనే సీఈఓ వెబ్సైట్ లో పెట్టనున్నఎన్నికల అధికారులు.

-అభ్యర్థులు అవసరమైతే 15వ తేదీ నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు.

- నామినేషన్ కేంద్రాలలోకి 3 వాహనాలు.. అభ్యర్థితో సహా ఐదుగురికే అనుమతి.

-రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల పరిధిలోపు ఒక్కో

అభ్యర్థికి సంబంధించిన 3 వాహనాలను మ అనుమతిస్తారు. పటిష్ట బందోబస్తు, ఎక్కడికక్కడ నిఘా..

ఎన్నికల్లో ఓటర్లను డబ్బులు, మద్యం, ఇతర కానుకలతో ప్రలోభపెట్టేందుకు జరిగే ప్రయత్నాలను అడ్డుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లాకలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ను పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లాలో వీడియో నిఘా బృందాలు, వీడియో వ్యూయింగ్ టీమ్ లు, అకౌంటింగ్ బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వెలియన్స్ లో ? ఖర్చుల పర్యవేక్షణ బృందాలు క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి చెప్పారు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి మద్యం, నగదు ప్రలోబపరిచే వస్తువులు సరఫరా కాకుండా జిల్లా సరిహద్దుల్లో 07 చెక్ పోస్ట్,05 డైనమిక్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసిపటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అట్టి చెక్ పోస్ట్ ల వద్ద సీసీకెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది అన్నారు.

సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ఈ నెల 3 వ తేదీ నుండి నామినేషన్ల పక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సిరిసిల్ల ,వేములవాడ నామినేషన్ల కేంద్రాల వద్ద100 సిబ్బందితో భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రెండు బీఎస్ఎఫ్ కంపెనీల 200 మంది సాయుధ బలగాలు రాగాత్వరలో మరో 4 కంపెనీల సాయుధ బలగాలు రావడం జరుగుతుంది అన్నారు.

# వైరాలో ప్రేమజంట ఆత్మహత్య

ఖమ్మం, నవంబర్ 3:ఖమ్మం జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది వైరా జలాశయం వద్ద పంట పొలాలలో ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్నది మృతులు బోనకల్లు మండలం బ్రాహ్మణపల్లి , రాపల్లి గ్రామాలకు చెందిన వాసులుగా గుర్తించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వారి మరణానికి కులం, కుటుంబ కలహాలే కారణమని తెలుస్తోంది.

# ప్రగతికి అడ్డా- అడ్డగుట్ట-డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్



సికింద్రాబాద్ నవంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); ఆసియాలోనే అతిపెద్ద స్లముగా ముద్రపడిన అడ్డగుట్టను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన గత ఘనత తమదేనని అడ్డగుట్ట రూపాన్ని మార్చిన చరిత్ర కెసిఆర్ కు దక్కిందని డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజ కవర్గం పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తీగుల్ల పద్మారావు గౌడ్ గురువారం అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ తో కలిసి అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రెండో రోజు విస్తృతంగా పర్యటించారు. ఇంటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకొని తమకు మద్దతు తెలపాలని అభ్యర్థించారు. రియో పాయింట్, బుద్ధా నగర్, లోహియా నగర్, బోయ బస్తీ, మొండి బండ్ నగర్, మరాఠా బస్తీ, తుకారం గేటు తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచారం సాగింది. ఈ సందర్భంగా స్థానికుల నుంచి పద్మా రావు గౌడ్ కు మంచి స్పందన లభించింది. అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మితో పాటు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి , కార్పొరేటర్, రాసూరి సునీత, బీఆర్ ఎస్ యువ నేతలు కిషోర్ కుమార్, కిరణ్ కుమార్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్, అడ్డగుట్ట డివిజన్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ అడ్డగుట్ట లో మౌళిక సదుపాయాలను కల్పించిన ఘనత తమదే అని అన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో నిలిచేలా తమ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. సీఎం కెసిఆర్ హ్యాట్రిక్ తో పాటు తాము కూడా హ్యాట్రిక్ సాధించడం ఖాయమని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక గంగపుత్ర సంఘం నాయకులు ఆయనకు మద్దతు ప్రకటించారు.

# సర్పంచ్‌లకు నిధులు ఇవ్వకుండా మోసం చేశారు

## - సర్పంచ్‌ల సంఘం గౌరవ అధ్యక్షులు బాబూరాజేంద్రప్రసాద్



విజయవాడ నవంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సర్పంచ్‌లకు నిధులు, విధులు ఇవ్వకుండా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మోసం చేశారని సర్పంచ్‌ల సంఘం గౌరవ అధ్యక్షులు బాబూ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఏపీ సర్పంచ్‌ల సంఘం ప్రతినిధులు పంచాయతీ ఛాంబర్ కార్యాలయంలో శుక్రవారం నాడు సమావేశం అయ్యారు. జగన్మోహన్‌రెడ్డి నిధుల మళ్లింపుపై మరోసారి కేంద్రానికి ఫిర్యాదులు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వందరోజుల కార్యాచరణతో వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు సాగించేలా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా బాబూరాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ..."గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఉద్యమించాం. 14, 15 ఆర్థి సంఘం నిధులు 8620కోట్ల రూపాయలను జగన్ దొంగిలించారు. కేంద్రానికి ఫిర్యాదు చేస్తే.. కేంద్ర కమిటీ వచ్చి విచారణ చేసి నిర్ధారించారు. కేంద్రం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఒక షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు తెలిసింది. గ్రామీణ ప్రాంతాల నిధులు వారికి ఇచ్చేయాలని ఆదేశించింది. దీనిపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. 2022, 23 ఆర్థిక సంవత్సరానికి చెందిన నిధులు 936 కోట్లు కూడా ఆగిపోయాయి. 23-24 ఆర్థిక సంవత్సరం నిధులు 2031కోట్ల నిధులు కూడా ఆపేశారు. దీంతో గ్రామాలల్లో తాగునీరు అందించడానికి కూడా ఒక్క రూపాయి లేని దుస్థితి. గ్రామాలల్లో ప్రజలకు జవాబు చెప్పలేక.. సర్పంచ్‌లు అవమానాలు ఎదుర్కొంటున్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.